ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 23-1-2026 పేజీ :11

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

- పురపాలక పీఠం హస్తగతం చేసుకోవడమే లక్ష్యం
- మీడియా సమావేశంలో స్పష్టం చేసిన జిల్లా పరిశీలకులు.
- అసెంబ్లీ ఇంచార్జి సర్వేల ఆధారంగానే టికెట్ కేటాయింపు
- గెలిచే సత్తా ఉన్నవారికే పార్టీ బీఫాం






## ఎన్నికలను దృష్టిలో ఉంచుకొ ని

# ఎమ్మెల్యే డ్రామాలు

### మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి)**

వచ్చే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ డ్రామా లు ఆడుతున్నాడని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదట బి ఆర్ ఎస్ పార్టీ క్యాలెండర్ ను నాయకులతో కలిసి ఆవి ష్కరించారు. అనంతరం కార్య కర్తలతో సమావేశమై కౌన్సిల ర్ ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లా లి అనే విషయాలను స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిజెపి వైఫల్యా లను ప్రజలకు వివరించాలని కార్య కర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో పూర్తిస్థాయి లో విఫలమైందన్నారు. మున్సి పాలిటీలను అధిక స్థానంలో బిఆర్ఎస్ కైవసం చేసుకుం టుందని ధీమా వ్యక్తం చేశారు. జోగు రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి లు చెప్పుకోవ డానికి ఇలాంటి అభివృద్ధి కా ర్యక్రమాలు గత బిఆర్ఎస్ ప్ర భుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాన్ని చెప్పుకుంటూ తిరగడం వారికి పరిపాటిగా మారిందన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుందన్నారు. ఎన్నికల్లో గడపగడపకు తిరు గుతూ బాకీ కార్డు తో పాటు , కాంగ్రెస్ ఇచ్చిన హామీలు గుర్తు చెయ్యాలన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పట్టణ అభి వృద్ధి సాధించగలిగామన్నారు, బీటీ రోడ్లు, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, జంక్షన్లో ,,కుడళ్ళ వద్ద ప్రముఖుల విగ్రహాల చౌక్ ల వద్ద సుందరీ కరణ, హైమా స్ లైట్లతో పట్టణాన్ని సుంద రంగా తీర్చిదిద్దుకోవడం తో పాటు హరిత హర కార్యక్ర మం, పట్టణ ఆరోగ్య సంరక్షణ కై, ఓ పెన్ జిమ్ లు, క్రీడా ప్రాంగ ణాలను ఏర్పాటు చేసుకొని ప్రజల ముందు కనిపిస్తున్నా యి అన్నారు.






## పాదయాత్రలో చూసిన గ్రామాలు, మనుషులను

# మర్చిపోలేదు

### ప్రజల సమస్యలే ప్రభుత్వ విధానాలకు పునాది

### పాదయాత్ర అనుభవాలే బడ్జెట్‌కు దిశానిర్దేశం

### గ్రామాల్లో విన్న కష్టాలకు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: భట్టి

బడ్జెట్ పెట్టే సమయంలో తాను పాదయాత్రలో చూసిన, విన్న ప్రజల కష్టాలు తీరేలా ప్రతి అంశాన్ని చూసి పెడుతున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సాయంత్రం ఆసిఫాబాద్ జిల్లా మోడీ జూరి గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆనాడు పాదయాత్ర సందర్భంగా మోడీ జురి గ్రామానికి చేరుకున్నాను. ఆరోజు ఉగాది పండుగ మూడు రోజులపాటు ఇక్కడే ఉన్నాను. ఏరువాక సందర్భంగా వెంకట్రావు పొలంలో అరకదున్నాను. ఎద్దులకు బెల్లం కొబ్బరి తినిపించాను. ఆ తర్వాత లక్ష్మణరావు పటేల్ ఇంట్లో అందరం కలిసి గుగ్గిల్లి తిన్నాం ఆ తర్వాత భోజనం చేశామని గుర్తు చేసుకున్నారు. తాను పాదయాత్ర చేసిన గ్రామాలు, మనుషులు, సమస్యలు ఏ ఒక్కటి మర్చిపోలేదని తెలిపారు. అందులో భాగంగానే మహిళలు ప్రయాణానికి ఇబ్బందులు పడొద్దని ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 22 ప్రజా జ్యోతి**



# సింగరేణి సంస్థను ఏటీఎం లాగా వాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను ఏటీఎం లాగా వాడుతున్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు . ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ , బీజేపీ శ్రేణులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, సింగరేణి క్వార్టర్లకు మరమత్తులు, సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి ఇండ్ల పట్టాలు , రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల భూమి ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ కార్మికులను మోసం చేసిందని రఘునాథ్ అన్నారు. సింగరేణి నిధులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు ఉపయోగిస్తుంది కానీ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉపయోగించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇద్దరు కలిసి సింగరేణి సంస్థను ఒక్క ఏటీఎం లా వాడుతున్నారు తప్ప కార్మికులకు న్యాయం చేయడం లేదని అన్నారు. సింగరేణి సంస్థలో కాంట్రాక్టులు ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు అప్పచెప్పి సంస్థ ఆదాయాన్ని



ముఖ్యమంత్రి కుటుంబం దోచుకుంటుందన్నారు. గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం సింగరేణిని దోచుకుంటే ఇప్పుడు గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చే వరకు బీజేపీ పోరాటం చేస్తుంది అని తెలిపారు. అనంతరం ఏరియా ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ కు వినతి పత్రం ఇచ్చారు .ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, ఎనగందుల కృష్ణ మూర్తి, పానుగంటి మధు, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, జీవీ ఆనంద్ కృష్ణ, కమలాకర్ రావు, మిట్టపల్లి మొగిలి, మద్ది సుమన్, సదయ్య, ఈర్ల సదానందం, బద్రి శ్రీకాంత్, చెల్ల విక్రమ్, బూర్ల చిరంజీవి, బుసరపు తిరుపతి, రావణవేణి శ్రీనివాస్, కట్కూరి తిరుపతి, బుద్దే మహేశ్వరి, మలావత్ జ్యోతి, విజయ్, స్వప్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించిన డైరెక్టర్ తిరుమల రావు



**జైపూర్, జనవరి 22: (ప్రజా జ్యోతి):** సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమల రావు గురువారం జైపూర్ మండలంలో ఉన్న సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి జీఎం నరసింహ రావు, జీఎం (పీసీఎస్) అండ్ (ఓ ఎం) ఎం. మదన్ మోహన్ పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ పర్యటనలో భాగంగా డైరెక్టర్ తిరుమల రావు ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న 1.800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ముందుగా 800 మెగావాట్ల ప్లాంట్‌లో భాగంగా నిర్మించబోయే కూలింగ్ టవర్స్ ప్రతిపాదిత ప్రాంతంలో భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను సంబంధిత అధికారులు వివరించారు.అనంతరం 800 మెగావాట్ల ప్లాంట్‌లోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ప్రాంతాన్ని సందర్శించి, బొగ్గును రైల్వే వాగన్ల నుండి వేగంగా ఖాళీ చేయడానికి ఉపయోగించే రైల్వే వాగన్ టిప్లర్ నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాంట్ ప్రస్తుత స్థితిగతులను 1.800 మెగావాట్ల ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్ ప్లానింగ్ దయాగ్రామ్ ద్వారా వివరించారు.తదుపరి ఏరియా స్టోర్స్‌ను పరిశీలించిన డైరెక్టర్ , స్టోర్స్‌లో ఏర్పాటు చేసిన త్రీ-టియర్ ర్యాకింగ్ సిస్టమ్స్, హెవీ మెటీరియల్, లైట్ మెటీరియల్ సెక్షన్లను పరిశీలించారు. ప్లాంట్ అవసరాలకు అనుగుణంగా మెటీరియల్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టోర్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఎస్టిపిపి క్రికెట్ లీగ్ 2026 పోటీలను డైరెక్టర్ తిరుమల రావు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్, జీఎంలు కొంతసేపు క్రికెట్ ఆడుతూ ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని వారు తెలిపారు.ఇక ప్లాంట్‌లో అదనంగా నిర్మించనున్న గ్రౌండ్ సోలార్ పవర్ ప్లాంట్ ప్రాంతాన్ని కూడా డైరెక్టర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న గ్రౌండ్ లెవెలింగ్ పనుల పురోగతిని ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి జీఎం ఎం. నరసింహ రావు, జీఎం (పీసీఎస్) అండ్ (ఓ ఎం) ఎం. మదన్ మోహన్, ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, ఏజీఎం (సివిల్-క్వాలిటీ) నవీన్, 1.800 మెగావాట్ల ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్, డీజీఎం (సి ఐ) శివప్రసాద్, డీజీఎం (వాటర్ సిస్టమ్స్) జనగామ శ్రీనివాస్, డీజీఎం (సివిల్) అజ్మల్లా ఖాన్, డీజీఎం (ఈ ఎం) పంతుల, డీజీఎం (పర్సనల్) కిరణ్ బాబు, ఎస్ఈ (సివిల్) బి. రాము, ఎస్ఈ (స్టోర్) శ్యాం సుందర్‌తో పాటు ఇతర అధికారులు, బీహెచ్ఈఎల్ అధికారులు, వివిధ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# టీఎన్జీవో డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ పి చంద్రయ్య

**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా టీఎన్జీవో డైరీ, క్యాలెండర్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ పి చంద్రయ్య బుధవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. మంచిర్యాల జిల్లాలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూగా పి చంద్రయ్య ఐఏఎస్ కన్ఫర్మేషన్ అయిన సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా టీఎన్జీవో డైరీని, క్యాలెండర్‌ను ఇచ్చారు. దీనికి అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ, టీఎన్జీవోలు రూపొందించిన డైరీ, క్యాలెండర్లు అద్భుతంగా ఉన్నాయని ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంతాయని కొనియాడారు దీనికిగాను టీఎన్జీవోస్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాంకుమార్, తిరుపతి, టౌన్ అధ్యక్షులు నాగుల గోపాల్ లు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ బీసీలకు అన్యాయం

బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఖమన ఉపసర్పంచ్ లోబడే లాహుకుమార్

**వాంకిడి,జనవరి 22(ప్రజాజ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల్లోను బీసీలకు అన్యాయం జరిగిందని బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లోబడే లాహుకుమార్ అన్నారు. గురువారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 15 శాతం ఉన్న అగ్ర కులలకు 61 మున్సిపల్ చైర్మన్ స్థానాలు కేటాయించారు.60 శాతం ఉన్న బీసీలకు 38 శాతం ఇది ఎక్కడి న్యాయం అని అన్నారు. బీసీలకు ద్రోహం చేస్తున్న రాజకీయ పార్టీలను బిసి లంతా కలిసి రాజకీయంగా బొంద పెడతామని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఇక ఎన్నికల నిర్వహించామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నేడు మాట తప్పి బీసీలకు మరో ఒకసారి మోసం చేసి మునిసిపల్ ఎన్నికలు నిర్వహిస్తుందని అన్నారు. ఒకవేళ 42 శాతం రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే బీసీలకు 52 మున్సిపల్ చైర్మన్ స్థానాలు వస్తుండే అని అన్నారు. గత 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికలు బీసీలకు 32 శాతం రిజర్వేషన్ జరిగితే 2026 లో మునిసిపల్ ఎన్నికల్లో 1 శాతం తగ్గించి 31 శాతం రిజర్వేషన్ బిసి లకు పరిమితం చేశారని అన్నారు.ద

# తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల్లో పోటీ చేస్తాం.

**లక్షెట్టిపేట, జనవరి 22(ప్రజాజ్యోతి) :** వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేసి తమ సత్తా చాటుతారని ఆ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంతెన సంపత్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత డిప్యూటీ సీఎం ఆదేశాలతో తెలంగాణలోని అన్ని జిల్లాలోని మున్సిపాలిటీల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందన్నారు. జనసేన పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం పనిచేస్తోందని వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ సిద్ధాంతాలు పని చేస్తాయని తెలిపారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ఆడహాక్ కమిటీ మెంబర్ మాయ రమేష్,రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు సాగర్, అప్పని రక్షిత్ వర్మ, నాయకులు బియ్యాల దినేష్, అజ్మీరా సాయి, ప్రవీణ్, అవునూరి కిరణ్, శేఖర్,తన్నీరు సాయి తదితరులు పాల్గొన్నారు

# మూడు తరాల ఉద్యమ యోధుడు , స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ

- కాంశ్య విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి
- మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం



**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** స్వతంత్ర సమర యోధుడు, నైజాం నిరంకుశ ప్రభుత్వానికి, రజాకార్ల దాష్టీకానికి వ్యతిరేకంగా, తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమలలో తన అంతిమ శ్వాస వరకు వీరోచితంగా అలుపెరుగని పోరాటాలు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ ముద్దు బిడ్డ , మూడు తరాల ఉద్యమ పితామహుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంశ్య విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం ఇచ్చారు . అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ఈ సందర్భంగా మాట్లడుతూ , మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ కు సంబంధం లేని సీమాంధ్రుల విగ్రహాలను పెట్టడానికి అనుమతులిచ్చిన మున్సిపాలిటీ అధికారులు వీటికి మద్దతు తెలిపిన రాజకీయ నాయకులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన చేనేత జౌళి శాఖ మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన గొప్ప త్యాగ ధనుడు , బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశ జ్యోతి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం గాని , నాయకులు గానీ , మున్సిపల్ అధికారులు గానీ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకపోవడాన్ని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక , బీసీ సంఘాలుగా , పద్మశాలి సమాజం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో సీమాంధ్ర నాయకుల విగ్రహాలు పెట్టడానికి అనుమతులిచ్చిన అధికారులు , ప్రజా ప్రతినిధులకు తెలంగాణ కోసం పోరాడి అసువులు బాసిన బాపూజీ విగ్రహం పెట్టడానికి అనుమతులు ఇవ్వకపోవడం , తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత కూడా తెలంగాణ అమరవీరుల విగ్రహాల ఏర్పాటు కు అనుమతించక పోవడం పట్ల ఇంకా సీమాంధ్ర పెట్టుబడి నాయకుల కను సంధల్లోనే పరిపాలన జరుగుతున్నదని , తెలంగాణ వాదిగా భావించాల్సి వస్తుందన్నారు. ఇకనైనా స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంశ్య విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం , ప్రజా ప్రతినిధులు , ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని లేని ఎడల భవిష్యత్తులో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ స్థాపన కోసం అన్ని ప్రజా , కుల సంఘాల నాయకత్వంలో శాంతి యుతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో బాపూజీ కాంశ్య విగ్రహం ఏర్పాటుకు జిల్లా , రాష్ట్ర , అఖిల భారత పద్మశాలి సంఘాల నాయకులు కూడా బాపూజీ విగ్రహ స్థాపనకి కృషి చేయాలని కోరారు .

# అడుగడుగునా.. సమస్యల్లోనే నా ప్రజలు ఒక్కోసారి కన్నీళ్లు తరువాయే

ఇకనైనా వాంకిడి మండలాన్ని అభివృద్ధి చేయాలి:మహేష్



**ఆసిఫాబాద్, జనవరి 22 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల ప్రజలు అనేక మండలంలో కూరుకు పోయిన సమస్యలతో సతమతమవుతున్నారని, వాంకిడి మండల పలు సమస్యలను పరిష్కరించాలని, మట్టి రవాణా ను చట్టబద్ధంగా కొనసాగించాలని,ఇసుక రవాణా పై సైతం పర్యవేక్షణ పెంచాలని వాంకిడి మండల సిపిఐ సహాయ కార్యదర్శి కోదురుపాక మహేష్ తెలిపారు.అడుగడుగునా.. సమస్యల్లోనే నా ప్రజలు ఒక్కోసారి కన్నీళ్లు తరువాయే అన్నారు. ప్రజలకు సదుపాయాలను కల్పించడంలోనే నిజమైన పాలన, అధికారం అన్నారు. ప్రజలు గోసలు పడుతుంటే పాలన చేతిలో ఉన్న అధికార పగ్గాలు పట్టుకుని ఏం లాభం అని విమర్శించారు.ప్రజల కష్టనష్టాలను తీర్చేందుకె పాలన, అధికారం ఉండాలని కోరారు. సామాన్య జనం రోజువారీగా ముప్పు తిప్పలు పడుతుంటే పాలన, అధికారం ఎందుకని విచారం వ్యక్తం చేశారు. పేదల బతుకులు, సామాన్య జీవుల గోసలు పోవాలంటే అధికార యంత్రాంగానికి పాలకులు జనాల సమస్యలను అనునిత్యం తమ దృష్టిలో ఉంచేందుకు పాటు పడాలని ఆశాభావాన్ని విజ్ఞప్తి చేశారు. ఎన్ని సమస్యలు పరిష్కరించామనేదే ప్రధాన నాయకుల లక్ష్యం, కర్తవ్యం అన్నారు. పాలన సాగుతోందని సామాన్య జనం హృదయాల్లో ఆ పాలన ప్రత్యేక ముద్ర వేసినప్పుడే ఎలక్షన్ సమయంలో ఆ పాలనకు వెనకంజలో ఆటంకాలు ఉండవని తెలిపారు. మండలానికి అనేక పరిష్కారానికి మార్గాలు అధికారులు, పాలకులు, ప్రభుత్వం కృషి చేయాలని ఆయన వేడుకుంటున్నారు.మంచి చేయడానికి ఆలోచన రోజులు, సంవత్సరాలు వృధా ఎందుకని,చెడుని, ధనాన్ని కూడా బెట్టేందుకు మాత్రమే అభివృద్ధికి ఆవడా దూరంలో ఎలాంటి సమస్యలైన పాతుకుపోయి ఉంటయన్నారు. తాను నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడటం చూసి అప్పుడప్పుడు కన్నీటి పర్యంతం అవుతున్నానని బరువెక్కిన హృదయ భావాన్ని చెప్పు కొచ్చారు. ఇప్పటికైనా నూతన పాలకులు, అధికారులు, ప్రభుత్వం వాంకిడి మండలాన్ని అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారన్నారు. అలుముకున్న కొన్ని సమస్యలను వివరించారు. మండలంలోని మినీ బస్ స్టాండ్ల సమీపంలో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారన్ని వాపోయారు. మినీ బస్టాండ్లు నిర్మించడం జరిగిందని, ప్రయాణికుల సౌకర్యం కోసం మరుగుదొడ్ల కొరత ఉండటం బాధ కరమన్నారు. మినీ బస్టాండ్ల సమీపంలో ప్రయాణికుల, మండల ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. మహిళల ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. మినీబస్ స్టాండ్ సమీపంలో మరుగుదొడ్ల ఏర్పాటు చేయడం ప్రయాణికులకు ఇది ప్రధాన సమస్యగా మారిందన్నారు .మహిళలు, పురుషులు, వికలాంగుల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.పబ్లిక్ ప్రదేశాల్లో ప్రతి 50-100 మంది ప్రయాణికులకు ఒక మరుగుదొడ్ల యూనిట్ మగ-ఆడ విభజనతో అవసరమని తెలిపారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 31 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అవుతుండటం,రేవంత్ రెడ్డి పరిపాలన తీరు బాగా లేకపోవడంతో మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 31 వ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దె రాజేష్ గురువారం బిఆర్ఎస్ పార్టీ లో చేరారు . మంచిర్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ ,మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ , మరియు చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జీ రాజా రమేష్ లు కూడా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల,బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిధులు,టిబి జి కే ఎస్ నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫైర్ సేఫ్టీ పై అవగాహన.



**జన్నారం,జనవరి22(ప్రజాజ్యోతి)శ్రీ:** జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు గురువారం రోజున ఫైర్ ఆఫీసర్ బి శ్రీనివాస్ ఫైర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా, వెంటనే అగ్నిమాపక సేవలకు ఫోన్ చేయాలని సూచించారు. వివిధ రకాల మంటలు: సాధారణ మంటలు, విద్యుత్ మంటలు, ద్రవాల మంటలను ఎలా ఆర్పివేయాలో తెలియజేశారు. అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా చూపించారు. ఎల్పీజీ గ్యాస్ వినియోగం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.గ్యాస్ లీకేజ్, సిలిండర్‌ను సురక్షితంగా హ్యాండిల్ చేయడం, రెగ్యులేటర్ వినియోగ విధానం వంటి అంశాలను ప్రాక్టికల్ డెమో ద్వారా విద్యార్థులకు చూపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,అగ్నిమాపక సిబ్బంది వై వినోద్, ఎం మధుకర్ ,బి ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హాజీపూర్ మండలం పెద్దంపేట ఆడపడుచులకు పి ఎస్ ఆర్ బతుకమ్మ చీరల పంపిణీ

**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఆడపడుచు అండా-దండా మన సాగరన్న అంటూ కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ దంపతుల ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలో ని హాజీపూర్ మండలంలోని పెద్దంపేట ఆడపడుచులందరికీ పి.ఎస్ ఆర్ బతుకమ్మ చీరాలను మంచిర్యాల ఎమ్మెల్యే కుటుంబ సభ్యురాలు శ్రీమతి కొక్కిరాల రోజా పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామాల స్వరంచుల, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో సమ్మక్క సారమ్మ లకు మొక్కులు

నిలువెత్తు బంగారం ( బెల్లం) ను సమర్పించుకుంటున్న భక్తులు



**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అంటే భక్తులకు గొప్ప నమ్మకమైన పండుగ. వన దేవతలుగా పిలవబడే ఈ ఇద్దరు అమ్మలను భక్తితో, బంగారం అని పిలవబడే బెల్లం ముద్దలతో, అలాగే పసుపు కుంకుమ, వడివియ్యం లను సమర్పించి సమ్మక్క సారలమ్మలను భక్తిశ్రద్ధలతో ముక్కులు సమర్పించుకోవడం.. తద్వారా తమ విన్నపాలను మన్నించి ఆ ఇద్దరు దేవతలు తమ కోరికలను తీరుస్తున్నారని భక్తులలో ప్రగాఢ విశ్వాసం నెలకొందని చెప్పడంలో నూటికి నూరుపాలు నిజం. ప్రతి రెండు ఏళ్లకు ఒకసారి జరిగే ఈ " మేడారం" జాతర ఈ సంవత్సరం కూడా ఈనెల 28,29,30,31 తేదీలలో ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరగనున్నది. ఈ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా అర్బక సంఘం అధికారికంగా ప్రకటించింది కూడా. ఈ నెల 28 న బుధవారం జాతర ప్రారంభం కాగా 31 శనివారం ముగుస్తుంది. ఇందులో ముఖ్య ఘట్టాలుగా చెప్పుకోవాలంటే జనవరి 28న సమ్మక్క- సారలమ్మ, గోవిందరాజు, పడిగిద్దరాజు లను చిలకలగుట్ట నుంచి గద్ద పైకి వస్తారు. 29న సమ్మక్క దేవతను గద్దెపైకి తీసుకువస్తారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. 31న అమ్మవారు వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. ఈ జాతర తెలంగాణ తోపాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రభుత్వం కూడా ప్రకటించింది. జాతర ప్రారంభం కాకముందే గత నెల రోజుల నుంచి సమ్మక్క సారలమ్మ దేవతలకు భక్తులు వేలాది లక్షలాదిగా మేడారం జాతర వద్దకు తరలివెళ్లి మొక్కులు చెల్లించుకుంటు భక్తితో వేడుకుంటున్నారు . ఈ ఏడాది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా భక్తుల సౌకర్యం కోసం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టంగా అన్ని భద్రత ఏర్పాట్లను చేయడమే కాక అన్ని సౌకర్యాలను సమకూర్చింది. సమ్మక్క సారలమ్మ లకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల పట్టణంలో పాటు, కోల్ బెల్ట్ ప్రాంతాలైన బెల్లంపల్లి, గోలేటి, మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్ ఏరియాలో సమ్మక్క సారలమ్మ కు భక్తి పూర్వకంగా కుటుంబాలతో కలిసి ప్రజలు, సింగరేణి కార్మిక కుటుంబాలవారు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ మొక్కులకు ముఖ్యంగా చెల్లించుకునే నిలువెత్తు బంగారం మొక్కు అనగా బెల్లంను తరాజులో కూర్చుని తమ నిలువెత్తు బంగారమును( బెల్లం) సమర్పించుకుంటున్నారు. దాంతో మంచిర్యాల పట్టణంలో అలాగే కోల్బెల్ ప్రాంతాల్లో బెల్లాన్ని విక్రయించే వ్యాపార కిరాణ దుకాణాలు వందలాదిగా వెలిశాయి. ఈ కిరాణ దుకాణాల ముందు ఎక్కడ చూసినా పెద్ద తరాజు, పెద్ద ఎత్తున బెల్లం ముద్దలు టన్నులకొద్దీ కనిపిస్తున్నాయి. తరాజులో భక్తులు కూర్చుని మొక్కు ప్రకారం తమ ఎత్తు నిలువెత్తు తమ నిలువెత్తు బంగారం సమర్పించుకోవడానికి భారీగా తరాజులను ఏర్పాటు చేశారు. ఈ బెల్లంలో మూడు రకాలైన బెల్లం ముద్దలను వ్యాపారస్తులు భక్తులకు అమ్ముతున్నారు. ఒకరకం బెల్లం కిలో ధర 38 కాగా మరో రకం బెల్లం కిలో 40, ఇంకో రకం బెల్లం కిలో లేదా ముద్ద ధర 58 నుంచి 62 రూపాయలకు అమ్ముతున్నారు. దాంతో టన్నులకొద్దీ బంగారం గా పిలవబడే బెల్లం వ్యాపారం లక్షల రూపాయలకు చేరుకున్నది. ఈ బెల్లం ను పక్క తెలుగు రాష్ట్ర మైన ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా మహారాష్ట్ర ఇతర, రాష్ట్రాల నుంచి వందలాది లారీల ద్వారా మంచిర్యాల కేంద్రానికి అలాగే కోల్బెల్ట ప్రాంతాల వ్యాపారస్తుల వద్దకు లోడ్ లు వస్తూనే ఉన్నాయి . భక్తులు తాము మొక్కుకున్న మొక్కు ప్రకారం ఇంటి యజమానితోపాటు, భార్య, కొడుకు-కోడలు, కూతురు-అల్లుడు, మనుమడు-మనవరాలు ల ఎత్తు బంగారాన్ని తూకం ద్వారా కొనుగోలు చేసి భక్తి పూర్వకంగా తమ ఇండ్ల వద్దకు తీసుకొని వెళ్లి అక్కడ తమ కుటుంబముతో పాటు తమ చుట్టాలను, బంధువులను, స్నేహితులను, శ్రేయోభిలాషులను, ఇంటి పరిసర ప్రాంతాల వారిని పిలుచుకొని ఇంట్లోనే సమ్మక్క సారలమ్మలకు భక్తపూర్వంగా పూజలు చేసిన అనంతరం మేకలను కోసి వచ్చిన వారికి భోజనాలను పెడుతున్నారు. తర్వాత తాము మొక్కులు సమర్పించుకున్న తమ నిలువెత్తు బంగారాన్ని అదేనండి .. బెల్లాన్ని వచ్చిన వారికి ప్రసాదంగా ఇచ్చి పంపుతున్నారు. దాంతో మంచిరాల పట్టణంతోపాటు కోల్బేల్ ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ దేవతలకు మొక్కులతో సందడిగా మారింది. అలాగే వ్యాపార ప్రాంతాల బజారులు కూడా రద్దీగా మారాయి.

# నా భారత్ – నా ఓటు"



**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని, సంబంధిత ఫోటోలు, వీడియోలను ఆయా శాఖల సోషల్ మీడియా ఖాతాలలో అప్ లోడ్ చేయాలని, ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఓటరు దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అధికారులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన

**ఆసిఫాబాద్, జనవరి 22 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, కలెక్టర్, ఎమ్మెల్యే కోవాలక్ష్మి, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన రోడ్ల నిర్మాణం, మౌలిక వసతులు, సాగునీటి సౌకర్యాలు, వ్యవసాయ రంగ సమస్యలతో పాటు ముఖ్యంగా గుండి మరియు లక్మాపూర్ బ్రిడ్జిల నిర్మాణాలపై మంత్రికి వినతిపత్రం అందజేసి, త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

## మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా అశోక్ నియామకం.



**లక్షెట్టిపేట,జనవరి 22(ప్రజాజ్యోతి):** మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ (మా )ఉత్తర తెలంగాణ నూతన అధ్యక్షులుగా లక్షెట్టిపేటకు చెందిన న్యాయవాది కూడెల్లి అశోక్ ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 21న ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కోర్ట్ కు వచ్చినప్పుడు ఈ నియామకపత్రం అశోక్ కు అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది అశోక్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ పరిధిలోని మాదిగ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అదేవిధంగా సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నైనీ బ్లాక్ సింగరేణి బొగ్గు కుంభకోణాలపై సీబీఐ విచారణ జరిపించాలి



**వాంకిడి,జనవరి 22(ప్రజాజ్యోతి):** నైనీ కోల్ బ్లాక్ వ్యవహారంలో సీబీఐ దర్యాప్తు చేయాలని ఆత్మ నిర్భర్ భారత్ కొమరం భీమ్ బిజెపి జిల్లా కన్వీనర్ కేసరి ఆంజనేయులు గౌడ్ గారు అన్నారు ఒక్క నైనీ కోల్ బ్లాక్ మాత్రమే కాకుండా మొత్తం సింగరేణిలో జరుగుతున్న, జరిగిన అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరగాల్సిన అవసరముందని నైనీ కోల్ బ్లాక్ టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల కొట్లాటతో రద్దు చేయడం జరిగిందని సింగరేణి బొగ్గు కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు సింగరేణితో పాటు కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని సింగరేణిని పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని, టెండర్ల ప్రక్రియ విషయంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సింగరేణిలో 49 శాతం కేంద్ర ప్రభుత్వ వాటా ఉన్నా, పెత్తనమంతా రాష్ట్ర ప్రభు త్వానిదే అన్నారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో అవినీతికి బాటలు బాటలు వేస్తున్నారని అవినీతి అక్రమాలకు సింగరేణి బంగారు బాతుగా మారిందని బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో పదేళ్లపాటు 'కల్వకుంట్ల ఫ్యామిలీ' మాటే సింగరేణిలో చెల్లుబాటైంది. టెండర్ల దగ్గర నుంచి చిన్నచిన్న కాంట్రాక్టుల వరకు ప్రతిచోటా కేసీఆర్ కుటుంబం ఆడింది ఆట అన్నట్టు సాగింది. గతంలో బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనలోనూ అనేక జిల్లాల్లో మండల కేంద్రాల్లోని సింగరేణి భూములు ఆక్రమణలకు గురి అయ్యాయి. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు వెంటనే ఇవ్వాలని బొగ్గు కుంభకోణాలపై సిబిఐ ఎంక్వయిరీ చేసి దోషులను శిక్షించాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

**పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించిన అజ్మీరా శ్యామ్ నాయక్**



**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 22 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంలో అజ్మీరా శ్యామ్ నాయక్ ఉప ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరేలా పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "ప్రజల ప్రభుత్వం అంటే ఇదే సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా అమలు చేస్తున్నాం"

**గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 22 ప్రజా జ్యోతి :** తెలంగాణలో ప్రజాపాలనకు నాంది పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కొనసాగుతున్నదని గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. ఈ రోజు కెరమెరి మండల పరిధిలోని మోడి, ఝరి గ్రామాల్లో నిర్వహించిన భారీ బహిరంగ సభల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గతంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా ఈ ప్రాంతాన్ని సందర్శించిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఉగాది పండుగ రోజుల్లో మూడు రోజుల పాటు ఈ ప్రాంతంలో గడిపి, ప్రజల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్న రోజులని స్మరించుకున్నారు. "అప్పుడు ప్రజల కష్టాలను చూశాం ఈ రోజు అదే ప్రజల కోసం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అమలు చేస్తున్నాం" అని భట్టి విక్రమార్క తెలిపారు. "మాటలు కాదు చేతల్లో చూపించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే. ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నాం" అని స్పష్టం చేశారు. అధికారం చేపట్టినప్పటి నుంచి గ్రామీణ ప్రాంతాలు, ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని కూడా ఆయన పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి భిన్నంగా, ఈ ప్రభుత్వం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజల కోసమే పనిచేస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జీసీసీ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ డీసీసీ అధ్యక్షులు కె. విశ్వప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మునీర్ అహ్మద్, కుసుమ్ రావు, స్థానిక సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఐ.ఏ.ఎస్. గా ఖరారు



**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా విధులు నిర్వహిస్తున్న పి. చంద్రయ్య భారత ప్రభుత్వ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్ అండ్ పెన్షన్స్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం ఐ.ఏ.ఎస్. గా ఖరారు చేయడం జరిగింది. జూలై 17, 2025 న మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహిస్తున్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఆసిఫాబాద్ అభివృద్ధి కార్యక్రమాలు



**కెరమెరి జనవరి 22 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి పర్యటన సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు మరియు సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ బాబు గారు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు, సాగునీటి సౌకర్యాలు, వ్యవసాయ రంగ సమస్యలు, ముఖ్యంగా గుండి మరియు లక్మాపూర్ బ్రిడ్జిల నిర్మాణాలు పై మంత్రి కి వినతిపత్రం అందజేశారు.



## చూసిన మనిషిని, ఊరును మర్చిపోలేను

**కెరమెరి, జనవరి 22 (ప్రజా జ్యోతి):** బడ్జెట్ రూపొందించే సమయంలో పాదయాత్రలో తాను చూసిన, విన్న ప్రజల కష్టాలు తీరేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా చేర్చుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సాయంత్రం ఆసిఫాబాద్ కుమ్రం భీమ్ జిల్లా కెరమెరి మండలం మోడీ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పాదయాత్ర సందర్భంగా మోడీ గ్రామానికి వచ్చినప్పుడు ఉగాది పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు గ్రామంలోనే ఉన్నానని భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. ఏరువాక పండుగ సందర్భంగా మొహర్లే వెంకట్రావు పొలంలో అరకదున్ని, ఎద్దులకు బెల్లం, కొబ్బరి తినిపించానని తెలిపారు. అనంతరం ఆత్రం లక్ష్మణ్ రావు పటేల్ ఇంట్లో గ్రామస్తులతో కలిసి గుగ్గిళ్లు తిని భోజనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాను పాదయాత్ర చేసిన గ్రామాలు, మనుషులు, వారు చెప్పిన సమస్యలను ఒక్కటిని కూడా మర్చిపోలేదని తెలిపారు. అందులో భాగంగానే మహిళలు ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని, 'పొలం బాటప్రజా బాట' కార్యక్రమం ద్వారా ప్రతి వారం రెండు రోజులు క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా పాదయాత్ర సమయంలో తనకు ఆతిథ్యం అందించిన వెంకట్రావు దంపతులు, మోడీ గ్రామ సర్పంచ్‌ను డిప్యూటీ సీఎం సాల్వతో సన్మానించారు. చివరగా గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన మండల అధ్యక్షుడు కుసుమ రావు

**కెరమెరి, జనవరి 22 (ప్రజా జ్యోతి):** మోడీ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుసుమరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కుసుమరావు, ఉప ముఖ్యమంత్రి పాదయాత్ర రోజులను గుర్తు చేసుకుంటూ నవ్వుతూ మాట్లాడారు. ఆనాటి పాదయాత్ర సమయంలో గ్రామానికి వచ్చిన సందర్భాలు, ప్రజలతో కలిసి నడిచిన అనుభవాలను ప్రస్తావిస్తూ సభలో ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పారు. పాదయాత్ర సమయంలో గ్రామ ప్రజలు చూపిన ప్రేమ, ఆదరణను ఎప్పటికీ మర్చిపోలేమని ఉప ముఖ్యమంత్రి పేర్కొనగా, అప్పటి జ్ఞాపకాలు సభలో హర్షాతిరేకాలను రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జంగిల్ సఫారీ వాహనం వినియోగించాలి: డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 22 ప్రజా జ్యోతి:** జిల్లాలో అటవీ శాఖ ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్న జంగిల్ సఫారీ వాహనాన్ని అటవీ వీక్షకులు వినియోగించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క్ సూచించారు.దజిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సఫారీ వాహనాన్ని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ హరిత, ఎమ్మెల్సీ దండే విటల్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, హరీష్ బాబు తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క్ మాట్లాడుతూ, "సఫారీ వాహనం జంతువులను సులభంగా వీక్షించడానికి ఉపయోగపడుతుంది. అటవీ అందాలను దగ్గరగా వీక్షించడానికి వీక్షకులు దీన్ని వినియోగించాలి" అన్నారు. తదుపరి వివరాలు అందించగా, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ తెలిపారు, "గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఫారీ వాహనం కొనసాగుతుంది. పెంచికలపేట రేంజ్‌లో సఫారీ వాహనం అందుబాటులో ఉంటుంది. అటవీ వీక్షకులు



వివరాలకు కాగజ్నగర్ ఎఫ్‌డిఓ అప్పయ్య (9346212281) లేదా పెంచికలపేట ఎఫ్ ఆర్ ఓ అనిల్ కుమార్ (9000003429) ను సంప్రదించవచ్చు. ఈ వాహనం ద్వారా అటవీ అందాలను సులభంగా వీక్షించవచ్చును." కార్యక్రమంలో ఎఫ్డిఓ అప్పయ్య, ఎఫ్‌ఆర్‌ఓ గోవింద్ చందు సర్దార్, డిఆర్ఓ యోగేష్, ఎఫ్ ఎస్ ఓ మహేందర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిమ్మ చీకట్లోనే మగ్గి పోతున్నాయ్!వీధులు పట్టించుకోరా సారు

**ఆసిఫాబాద్, జనవరి 22 (ప్రజాజ్యోతి):** వీధి దీపాలు లేకపోవడం పలు వీధుల కాలనీలు రాత్రివేళ అంధకారంలో మగ్గుతున్నాయి.కాలనీ వీధి ప్రజలు భద్రతకు నోచుకోవడం లేదు.పాములు,దొంగతనాలు జరుగుతాయని ఆందోళన చెందుతున్నారు.దీంతో కాలనీ వాసులు అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. రాత్రి వేళల్లో రోడ్డుపైకి రావాలంటే ప్రజలు చీకట్లో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని పలు వీధులు అంధకారంలో మగ్గుతున్నాయి.వీధి దీపాలను అమర్చడంతో పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపించారు. గత సంవత్సరం ఎండా కాలంలో వీచిన గాలి దుమారానికి ఒక పోల్ కృంగిపోయి ప్రమాదంలో ఉందని తెలిపారు. అప్పటి నుండి ఆ లైన్ లో వీధి దీపాలు పెట్టడం లేదని వాపోయారు. వారంలో సమస్య తీరుస్తా అన్నారని, అంతలోనే సర్పంచ్ ఎలక్షన్ వచ్చాయని అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి లక్ష్మీ నగర్ కాలనీలో వీధి దీపాలు అమర్చలని ఉప్రే శ్యామ్ రావు కోరారు. సర్పంచ్ ఎలక్షన్ అయిన తరువాయి మెయిన్ లైన్ లో పెట్టారన్నారు. సైడ్ లైన్ లో మర్చి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వీధి లైన్ లో



దాదాపు 20 వరకు ఇండ్లు ఉన్నాయని పేర్కొన్నారు.వీధిలైట్ల ఏర్పాటు అంతంత మాత్రంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. మేజర్‌పంచాయతీ,మండల కేంద్రంలోని వీధులు అంధకారం లోనే సతమతమవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. వీధిలైట్లు వెలగక పలు గ్రామపంచాయతీ ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం.పండుగ రోజుల్లో సైతం చీకటిమయంగా దర్శనం ఇస్తున్నాయి. కొత్తలైట్లు ఏర్పాటు చేయాలని పలు గ్రామపంచాయతీ ప్రజలు కోరితే నూతన సర్పంచ్ లు నిధులులేవని,రాలేవని వస్తాయని, చెప్పి సర్పంచ్‌లు చేతులెత్తేస్తున్నారనేది గమనార్హం.

## మా మంత్రి వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**చెన్నూరు కాంగ్రెస్ శ్రేణులు**

**మంచిర్యాల, 22, జనవరి ( ప్రజా జ్యోతి ):** మా నాయకుడు . మంత్రి వివేక్ వెంకటస్వామిపై ఎవరరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు . చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నూరు పట్టణంలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు . మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మూల రాజి రెడ్డి లు మంత్రి వివేక్ వెంకటస్వామి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు .ఈ సందర్భంగా వారు మాట్లడారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏం అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. చెన్నూరు నియోజకవర్గంలో ఆటోలు వెళ్లలేని గల్లీలు ఉండేవని, మా నాయకుడు మంత్రి వివేక్ వెంకటస్వామి వచ్చాక ఎన్నో రకాల కోట్లాది నిధులతో అభివృద్ధి పను జరిగాయని, జరుగుతున్నాయని ,అన్ని వాడల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లు కట్టించారని గుర్తు చేశారు. జైపూర్ పవర్ ప్లాంట్ లో అదే విధంగా వేరే ఇతర ప్రైవేట్ సంస్థల్లో ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన మాహా నాయకుడు వివేక్ అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నిధులు తీసుకొచ్చి చెన్నూరు నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దున్నట్లు తెలిపారు



.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టామని అని గొప్పలు చెప్పుకునే బి ఆర్ ఎస్ నాయకుల వల్ల ఒక ఎకరాకు కూడా నీళ్లు అందలేదన్నారు .కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో చెన్నూరు నియోజకవర్గంలో వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినప్పుడు సుమన్ ఎక్కడ పోయాడని ప్రశ్నించారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ ముంపు బాధితులకు నష్టపరిహారం ఇప్పించిన ఘనత మంత్రి వివేక్ వెంకటస్వామికే దక్కుతుందన్నారు. మరో సారి మా మంత్రి వివేక్ వెంకటస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తీవ్రంగా మరోసారి హెచ్చరించారు. ఈ సమావేశం లో చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్, పార్టీ పట్టణ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అజ్మీరా శ్యామ్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**ఆసిఫాబాద్, టౌన్ జనవరి22 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంఖ్య పెరుగుతోంది. కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ నేతృత్వంలో 20వ వార్డు మేకలవాడ చెన్నూరి. రమ్య ఆధ్వర్యంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పార్టీకి చేరారు. గురువారం రాత్రి ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ్ కూడా పాల్గొని కొత్తగా చేరినవారిని కండువాలు కప్పి పార్టీ తరఫున స్వాగతించారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, "ఆసిఫాబాద్ ప్రజలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను. ఎవరికైనా సమస్య ఎదురైతే పరిష్కారం కోసం ముందుంటాను" అని తెలిపారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుండి మంచి స్పందన వస్తోంది, అభివృద్ధిని సాధించడానికి కాంగ్రెస్ పార్టీనే మార్గం అని తెలిపారు. అతను మరోసారి పేర్కొన్నారు, "ఇతర పార్టీల నుండి కూడా వార్షికంగా చేరికలు జరుగుతూనే ఉన్నాయి. రాబోయే ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పీఠాన్ని సత్తాచాటే విధంగా కైవసం చేసుకోవడానికి తాము కృషి చేస్తున్నాము. పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలి." కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు వైరగడే, మారుతి, కాంగ్రెస్ నాయకులు మోహన్, ఇమ్రాన్, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కొమురం భీంMGNREGS అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెండింగ్ త్వరగా విడుదల చేయాలనీ ఉప ముఖ్యమంత్రి వినతి

**కేరమేరి జనవరి 22 ప్రజా జ్యోతి:** కొమురం భీంఆసిఫాబాద్ జిల్లాలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు గత 5 నెలలుగా జీతాలు అందకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికంగా ఆవేదన వ్యక్తం చేశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం ఒక విన్నపం ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు తమ సమస్యను తెలియజేశారు. విన్నపంలో, "గత ఆగస్టు నుండి డిసెంబర్ 2025 వరకు జీతాలు అతి త్వరగా విడుదల చేయాలని" కోరారు. జీతాలపై ఆధారపడిన వారు కుటుంబ అవసరాలను నెరవేర్చడానికి చాలా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ విన్నపంలో, తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి నెల మొదటినే జీతాలు అందేలా వ్యవస్థ అమలు చేయాలని స్పష్టం చేస్తూ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకూ అదే అమలు కావాలని ఆశించారు. వీరి విన్నపం ప్రభుత్వం త్వరగా స్పందించి పెండింగ్ జీతాలను వారికీ అందజేయాలని ఆశిస్తున్నట్లు తెలిసింది



# బెల్లంపల్లి మున్సిపల్ కురుక్షేత్రం..

**టికెట్ల కోసం బయోడేటా యుద్ధం..**

**పైరవీకారుల గల్లా పెట్టె ఖాళీ నిండనుందా?**

**ఎమ్మెల్యే పేరుతో ద్వితీయ శ్రేణి నాయకుల భేరసారాలు..**

**బెల్లంపల్లి( ప్రజా జ్యోతి ) జనవరి 22:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల వేడి సెగలు పుట్టిస్తుంటే, సింగరేణి బొగ్గు గని ప్రాంతమైన బెల్లంపల్లిలో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. మున్సిపాలిటీలోని 34 వార్డులలో పాగా వేసేందుకు అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు హోరాహోరీగా తలపడుతున్నారు. అయితే, ఈసారి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఒక 'రిటెన్ టెస్ట్'ను తలపిస్తుండటం విశేషం.

**క్యాంప్ ఆఫీస్ వద్ద 'బయోడేటా'ల జాతర....**

సాధారణంగా టికెట్ల ఎంపిక నాయకుల ఇళ్ల వద్ద జరుగుతుంది. కానీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఈసారి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. అభ్యర్థులెవరూ గ్రూపులుగా రాకూడదని, ప్రతి ఆశావహి తన వ్యక్తిగత వివరాలు, వార్డులో చేసిన సేవా కార్యక్రమాలు, రాజకీయ నేపథ్యంతో కూడిన బయోడేటాను నేరుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సమర్పించాలని ఆదేశించారు. కేవలం అనుచరులని కాకుండా, విద్యార్హతలు, ప్రజల్లో ఉన్న ఇమేజ్, వార్డులో ఉన్న సామాజిక సమీకరణాలను బట్టి ఎమ్మెల్యే అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. ఆశావహుల తాకిడి.... ఇప్పటివరకు ఒక్కో వార్డు నుంచి సగటున 4 నుండి 6 మంది బయోడేటాలు అందజేసినట్లు సమాచారం. దీంతో క్యాంప్ ఆఫీస్ ప్రాంగణం అభ్యర్థుల సందడితో నిండిపోయింది.

**ఎమ్మెల్యే పేరుతో 'బ్లాక్ మార్కెట్' రాజకీయం...**

టికెట్ల కేటాయింపులో ఎమ్మెల్యే నిర్ణయమే అంతిమం కావడంతో, కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు దీనిని వ్యాపారంగా మార్చుకుంటున్నారు.

ఎమ్మెల్యే గారు మా మాటకు విలువ ఇస్తారు.. ఫలానా మొత్తం ఇస్తే నీకు టికెట్ ఖాయం" అంటూ ఆశావహులతో కొందరు నేతలు బేరసారాలు మొదలుపెట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిజమైన కార్యకర్తలను కాదని, డబ్బున్న వారికే టికెట్లు అమ్ముకుంటున్నారనే ప్రచారం కొన్ని వార్డుల్లో పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది. దీనిపై ఎమ్మెల్యే దృష్టి సారించి, అక్రమాలకు తావులేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. మేమే అభ్యర్థుల ఆశావహుల అత్యుత్సాహం!

టికెట్ ఖరారు కాకముందే కొన్ని వార్డుల్లో పరిస్థితి విచిత్రంగా ఉంది.

కొంతమంది నాయకులు సోషల్ మీడియాలో 'వార్డు అభ్యర్థి'గా తమ ఫోటోలతో పోస్టర్లు వేసుకుని ప్రచారం మొదలుపెట్టేశారు.

# శ్రీరామ రాజ్యాంగ గ్రామాభివృద్ధికి బాటలు వేస్తా:సరండి సర్పంచ్

**ఆసిఫాబాద్, జనవరి 22 (ప్రజాజ్యోతి):**వాంకిడి మండలంలోని పలు గ్రామపంచాయతీ గ్రామాల్లో గ్రామస్తులు అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన మూడవ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా సరండి తదితర పలు గ్రామాల్లో గణనీయంగా నిర్వహించారు. గ్రామాల్లోని రామాలయంలోని అందరూ కలిసికట్టుగా శ్రీరామునికి పూజలు చేసి మరియు అన్నదాన మహా ప్రసాదం ఏర్పాటు చేశారు.రాత్రంతా జాగారం చేసి దేవుని నామ జపంతో భజన చేశామన్నారు.అనంతరం కండువలను పెద్దలు సర్పంచ్, వార్డు సభ్యులకు బహుకరించారు. గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో తిలకించారు. అయోధ్య రామమందిరంలో బాల రాముని విగ్రహం ప్రతిష్ఠాపన హిందువులకు ఒక గొప్ప ఆధ్యాత్మిక ఘట్టం, ఇప్పుడు మూడేళ్ల వార్షికోత్సవ వేడుకలు జరిపామని గ్రామస్తులు తెలిపారు.



## కనర్గం సర్పంచ్, ఉపసర్పంచ్ నేతృత్వంలో వంతెన పూర్తి ప్రజా అభినందనలు

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 22:ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలోని కనర్గం గ్రామపంచాయతీ పరిధిలో, గ్రామ సర్పంచ్ కొట్నాక్ భీంరావ్ మరియు ఉపసర్పంచ్ దుర్గం జీవన్ నేతృత్వంలో, కనర్గం నుండి రోహిణి, గూడా, చిలటిగూడ, చల్పాలాగూడ, ఆదివాసీ గూడాలకు వెళ్లే చికిలి వాగుకు తాత్ కాళికా వంతెన విజయవంతంగా ఏర్పాటు చేయబడింది. సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రకారం, ఈ వంతెన వర్షాకాలంలో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుంది. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, స్థానికులు పాఠశాలలు, వైద్య కేంద్రాలకు సులభంగా చేరుకోవడానికి వీటికి ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. ఈప్రాజెక్టు పనులు సమన్వయపూర్వకంగా పూర్తయినందున, గ్రామాభివృద్ధి మరియు ప్రజాసౌకర్యాల పరిరక్షణలో ఇది ప్రధాన దోహదం అవుతుందని అధికారులు, గ్రామ నాయకులు చెప్పారు.

## మోడీ గ్రామంలో ఉప సీఎం బట్టి విక్రమార్కకు బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘన సన్మానం

**కేరమేరి జనవరి 22 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ని మోడీ గ్రామపంచాయతీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు మోహమ్మద్ సుజాయిత్ ఖాన్ పాల్గొన్నారు. ఈసన్మాన కార్యక్రమంలో మోడి సర్పంచ్ ఆత్రం లక్ష్మణ్, మహమ్మద్ ఖాన్ సహా అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రికి శాలువా అర్పించి, గౌరవం తెలిపిన కార్యక్రమం ఘనంగా జరిగింది. పార్టీ నేతలు మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిల్లో బాలికల విద్యాభివృద్ధి, ప్రాంతీయ సమాజం అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి చేపట్టిన చర్యలు అభినందనీయమని తెలిపారు.





# టీజీ ఎన్పిడిసీఎల్) చైర్మన్ కర్ణాటి వరుణ్ రెడ్డి కి ఘన సన్మానం

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో వరుణ్ రెడ్డి సన్మానం**

**కేరమేరి జనవరి 22 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క్ పర్యటనలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చిన ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎన్ పి డి సీ ఎల్) చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్ణాటి వరుణ్ రెడ్డి గారిని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని, వరుణ్ రెడ్డి సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రతినిధులు సామూహికంగా ఫొటోలు తీశారు.

# సీఎం బట్టి విక్రమార్క పర్యటన విజయానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు:

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 22 ప్రజా జ్యోతి:** కొమరం భీం, ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు జిల్లా ప్రజలకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యాలయంలో మాట్లాడిన ఆమె, ఉప ముఖ్యమంత్రి పర్యటన ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, అభివృద్ధి పథకాల అమలుకు దిశానిర్దేశం చేయడం జీర్ణమైన ఉపయోగాన్ని కలిగించిందని అన్నారు. పర్యటనను సాఫీగా, క్రమబద్ధంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం, భద్రతా సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే పార్టీ శ్రేణులు, కార్యకర్తలు క్రమశిక్షణతో, ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రజల హృదయాలకు చేరువ చేశారు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం మరియు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఐక్యతతో ముందుకు సాగుతుందని ఆమె హామీ ఇచ్చారు.



## కేస్లాపూర్ నాగోబా ను దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేస్లాపూర్ నాగోబ దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని నాగోబ స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి కి పూజారులు, మెస్రం వంశీయులు పూర్ణ కుంభంతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో నాగోబ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని మంత్రి ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి, ఆదివాసీల సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన కేస్లాపూర్ నాగోబ క్షేత్రం విశిష్టత అపూర్వమని పేర్కొన్నారు. నాగోబ జాతర సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, వారికి అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్ మర్మట్, అధికారులు, మెస్రం వంశీయులు, భక్తులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

**జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా**



**నిర్మల్, జనవరి 22 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో స్థానిక దివ్యాంగుల కార్యాలయం గాజుల్ పెట్ నిర్మల్ లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు సట్టి సాయన్న మాట్లాడుతూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉండి పలు సమస్యల పైన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని దివ్యాంగులు అందరూ ఎన్నో సమస్యలు దివ్యాంగులకు అంతుదయ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్లు, 6000 పెన్షన్ పెంపు బ్యాక్లాగ్ పోస్టులు, స్థానిక మున్సిపల్ ఎలక్షన్ దివ్యాంగుల రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఈ యొక్క సమావేశంలో చర్చించడం జరిగినది. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లాలోని జెండా ఆవిష్కరణ ఉంటుంది కాబట్టి జిల్లాలోని దివ్యాంగులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ యొక్క సమావేశంలో చర్చించడం జరిగినది. ఇట్టి సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కే ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుగొండ ముత్యం, టీ క్రాంత్ కుమార్, కే భగవాన్, సిహెచ్ నరసయ్య, డి మధు కుమార్, టీ భూమేష్, ఎస్ సత్యనారాయణ, జి వెంకటేష్, చిన్నక్క, శాంత, సౌమ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై ఇమ్రాన్ ఖాన్

**పాల్గొన్న కుమారి సర్పంచ్ - ఉప సర్పంచ్**




**నేరడిగొండ జనవరి 22 ( ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఈరోజు నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ చేతులమీదుగా నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ప్రజా జ్యోతి దినపత్రిక నిర్వాహకులను అభినందించారు. ప్రజల సమస్యలను వెలికి తీసి నిజాయితీగా రాయడంలో పత్రికలు ఎంతో శ్రమిస్తాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు ప్రజా జ్యోతి వంటి పత్రికలు ప్రభుత్వ మరియు ప్రజల మధ్య వారధిలా పనిచేస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను సేకరించి ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లడంలో దినపత్రికలు కీలక బాధ్యత వహిస్తుందని స్పష్టం చేశారు. ఇందులో కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి – లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, పోలీస్ సిబ్బంది. సతీష్, పి. తిమోతి రమణ, కారోబార్ రాజు, వార్డు. వివేక్, తదితరులు ఉన్నారు.



## చదువుల తల్లి ఒడిలో వసంత పంచమి వేడుకలు

**బాసరలో వసంత పంచమికి పటిష్ఠ బందోబస్తు**

**బందోబస్తును ఉద్దేశించి పోలీసు అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ**

**వసంత పంచమి వేడుకలకు సంసిద్ధంగా ఉన్న నిర్మల్ పోలీస్**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్, జనవరి 22 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా బాసరలో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా వేడుకలు నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా బాసర ఆలయ ప్రాంగణం వద్ద ఉన్న జీ ఎస్ గార్డెన్ లో పోలీసు అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఆలయ పరిసర ప్రాంతాల్లో, భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండే మార్గాల్లో ప్రత్యేకంగా పోలీసు బలగాలను మోహరించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా బారికేడింగ్, క్యూలైన్లు, పార్కింగ్ ఏర్పాట్లు, లడ్డు కౌంటర్ల వద్ద రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ముందుగానే సిద్ధం చేసినట్లు ఎస్పీ తెలిపారు. అదేవిధంగా సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, సాదా దుస్తుల్లో పోలీసులు, కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే సమీప పోలీసు సిబ్బందికి లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని భక్తులను కోరారు.

## కరెంటు తీగలు అంటుకొని ఇల్లు దగ్ధం

**నేరడిగొండ జనవరి 22( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుప్టి గ్రామానికి చెందిన దూడ భూమన్న ఇంటిలో కరెంటు తీగలు అంటుకొని పూర్తిగా నేలమట్టమయింది. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కుప్టి గ్రామానికి చెందిన దూడ భూమన్న తండ్రి పెద్దలు ఇంటి నంబర్ 1- 108 గల ఇంటిలో ఆరుగురు నివాసం ఉంటారు. వృత్తి వ్యవసాయము 1.35 గుంటల భూమి కలదు. ఈరోజు ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇంటిలో కరెంటు మీటర్ వద్ద కరెంటు తీగలు అంటుకొని మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చేసరికి ఇంటి పైకప్పు పూర్తిగా దగ్ధమైంది. ఇంటి సరుకులు, పెండ్లి బట్టలు, వెండి, గొలుసులు, కమ్మలు, రెండు తులాల బంగారం, టీవీ, కూలర్, పుస్తెలు, ఇంటి పైకప్పు కట్టె సామాగ్రి వంట సామాగ్రి వ్యవసాయ పట్టా పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, బ్యాంక్ పాస్బుక్కులు, వీటితోపాటు నగదు 40 వేల రూపాయలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. మొత్తానికి కలిపి 11,1400, పదకొండు లక్షల,14 వేల రూపాయలు, నష్టపోయినట్లు రెవెన్యూ అధికారులు వంచన వేశారు. కుటుంబ సభ్యులకు ఎవరికి ప్రాణహాని కలగలేదు. బాధిత కుటుంబాన్ని అధికారులు ప్రభుత్వం ఆదుకోని నష్టపరియాన్ని అందించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# దేవ్‌గూడలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలంగా ణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మ ల్లు బట్టి విక్రమార్క ఆదేశించా రు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువా రం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దేవ్‌గూడ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమల వుతున్న ప్రభుత్వ సంక్షేమ పథ కాల పురోగతిని ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రా మస్థులతో నేరుగా ముచ్చటిం చిన ఉప ముఖ్యమంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, అంగన్‌వాడీ కేంద్రం పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన**

గ్రామంలో మంజూరైన ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీ లించిన ఉప ముఖ్యమంత్రి, ల బ్ధిదారులతో మాట్లాడి నిర్మా ణంలో ఎదురవుతున్న ఇబ్బం దులను అడిగి తెలుసుకున్నా రు. ఇళ్ల నిర్మాణాలు నాణ్యత తో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ని ధుల విడుదలలో ఎలాంటి జా ప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.

**అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ**

గ్రామంలోని అంగన్‌వాడీ కేం ద్రాన్ని సందర్శించిన ఉప ము ఖ్యమంత్రి, అక్కడ పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ- స్కూల్ విద్యా సదుపాయాలు గురించి వివరాలు తెలుసు కు న్నారు. గర్భిణీలు, బాలింత ల కు ప్రభుత్వం అందిస్తున్న సేవ లు పూర్తిస్థాయిలో అందుతు న్నాయా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. చిన్నారుల ఆరో గ్యం, పోషణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.

**ప్రజలతో ముఖాముఖి**

గ్రామస్థులతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి, వారి సమ స్యలను స్వయంగా విన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యే యం అని పేర్కొంటూ, అర్హులై న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథ కాలు అందేలా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు.

**అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

అభివృద్ధి పనుల్లో ఎలాంటి జా ప్యం లేకుండా చూడాలని, ము ఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణాలు, నిధుల విడుదల, మౌ లిక వసతుల కల్పన విషయా ల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా చూడా లని జిల్లా అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా క లెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, పి.ఓ. ఐటిడిఏ యు వరాజ్ మర్మాట్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జైనూర్ జంగాం హనుమాన్ ఘాట్ వద్ద డిప్యూటీ సీఎం బ ట్టి విక్రమార్కకు ఘన స్వాగ తం



బట్టి విక్రమార్కకు శాలువాతో సన్మానించిన డిసిసి అధ్యక్షురా లు ఆత్రం సుగుణక్క



**జైనూర్ జనవరి 22, (ప్రజా జ్యోతి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రా ష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు జైనూర్ మం డలం జంగాం హనుమాన్ ఘా ట్ వద్ద డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ ముఖ్యమంత్రి ని శాలువాతో సన్మానించారు. అనంతరం బట్టి విక్రమార్క జం గాం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఎమ్మెల్సీ దండే విట్ట ల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, డీసీసీ అధ్యక్షురా లు ఆత్రం సుగుణక్క, మాజీ డీ సీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, నియోజకవర్గం ఇంచార్జ్ శ్యామ్ నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆ త్రం సక్కు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమా ర్క జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జి ల్లాలోని ఆదివాసీ ప్రాంతాల స మగ్ర అభివృద్ధి కోసం అన్ని వి ధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ.

**జన్నారం,జనవరి21(ప్రజాజ్యోతి):** శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెట్టుపెల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కందుల రమేష్, ప్రధాన కార్యదర్శి అయ్యోరి శ్రీనివాస్. కమిటీ సభ్యులు చెట్టుపెల్లి రాజమౌళి, పోతు వేణు,రాము,రంజిత్, సత్యం, నారాయణ, ప్రదీప్,శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: జువ్వాజీ అనిల్ గౌడ్



**తిర్యానీ, జనవరి 21( ప్రజా జ్యోతి):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యానీ మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల చిన్నరెడ్డిపల్లి స్టేజ్ వద్ద వెలసిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవాలు ఈ నెల 28 నుండి 31 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. అనంతరం జాతర ప్రాంగణాన్ని పరిశీలించి, నిర్వహణ కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, తిర్యాని సర్పంచ్ మడావి రాజేష్, కన్నెపల్లి సర్పంచ్ తుమ్రం మాన్కు, ఆలయ పూజారి బొమ్మగోని సత్య గౌడ్ శశికళ, కరిగంటి బాపు,వెడ్మ శంకర్, నిర్వాణ కమిటీ అధ్యక్షులు గుండం రారాజ్, ఉపాధ్యక్షులు జంగు, ప్రధాన కార్యదర్శి కుడ్మేత అర్జున్, కోశాధికారి తిరుపతి, గేడం శీను, మంగరాజు, బద్ది మహేందర్, ఏదుల తిరుపతి, రాజ్ కుమార్, సుశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా స్ఫూర్తి అవసరం



**లక్ష్మణ చాంద, జనవరి 22 (ప్రజా జ్యోతి):** మండలంలోని పీచర, ధర్మారం గ్రామ పంచాయతీల లోని పాఠశాల విద్యార్థులకు క్లస్టర్ లెవెల్ సీఎం కప్ ఆటలను గురువారం రోజున స్థానిక ఎంపీడీవో రాథోడ్ రాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా స్ఫూర్తి అవసరమని అన్నారు. గ్రామీణ వాతావరణం లో ఉండే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉండేందుకు ఈ సీఎం కప్ పోటీలలో పాల్గొని మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు రావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పీచర గ్రామ సర్పంచ్ తిప్పని రాజేశ్వర్, ధర్మారం సర్పంచ్ బుర్రముత్యం, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న మాస్ సంస్థ



**నేరడిగొండ జనవరి 22,(ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండల కేంద్రంలోని వర్తమన్నూర్ లో పేద బిడ్డల ఉన్నత చదువులు మరియు దళిత విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా మాస్ సంస్థ నిరంతరం పనిచేస్తోందని మాస్ సంస్థ ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ జిల్లేపల్లి నవీన్ కుమార్ మాట్లాడు తెలిపారు. బజరత్నూర్ మండలం వర్తమన్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని ఆరెల్లి మల్లీశ్వరి, తండ్రి రవి, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సన్‌రైస్ అకాడమీలో నీట్ పరీక్షకు సన్నద్ధమవుతోందనీ ఆయన అన్నారు. చదువులో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువు కొనసాగించలేని పరిస్థితిలో ఆమె ఉందన్నారు. విద్యార్థిని కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకున్న అనంతరం ఈ విషయం మహా ఆది సేవ సంస్థ దృష్టికి తీసుకువెళ్లగా, గురువారం రోజున సంస్థ తరఫున విద్యార్థినికి హాస్టల్ వసతి నిమిత్తం నెలకు రూ.4,000 చొప్పున 6 నెలల కోసం మొత్తం రూ.24,000 నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఆరేపల్లి గణేష్, బర్కుంట సుభాష్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ పిలుపైన “పే బ్యాక్ టు ది సొసైటీ” సిద్ధాంతంతో మాస్ సంస్థ గత 6 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తూ, దాదాపు 260 మంది పేద విద్యార్థులకు రూ. .3307273 ఆర్థిక సహాయం అందజేసిందని తెలిపారు. ఉన్నత విద్య కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద విద్యార్థులు లేదా వారికి సహాయం చేయదలచిన దాతలు క్రింది నంబర్లను సంప్రదించవచ్చని వారు తెలిపారు: 9010730380, 9704887530, ఈ కార్యక్రమంలో మాస్ సంస్థ సభ్యులు, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ , మాస్ కోఆర్డినేటర్ అదిలాబాద్ జిల్లా జిల్లిపల్లి నవీన్ కుమార్, సుభాష్, చిన్నయ్య, సాగర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పంచాయతీ భవనాల నిర్మాణం

**ఎమ్మెల్యే పాయల శంకర్**

**జీపీ బిల్డింగ్ కి భూమిపూజ**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాల్లో పూర్తిస్థాయి కేం ద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథ కం నిధుల ద్వారా నిర్మించడం జరుగుతోందని ఎమ్మెల్యేపాయ ల్ శంకర్ అన్నారు. ఆదిలాబా ద్ రూరల్ మండలంలోని లాం డసాంగి గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భ వన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పా యల మాట్లాడుతూ పక్కా గ్రా మ పంచాయతీ భవనాలు లే ని పంచాయితీలకు నూతన భవనాలను నిర్మించడం జరు గుతుందన్నారు. అదేవిధంగా పొలం బాట కార్యక్రమంలో భా గంగా వర్షాకాలంలో పంట పొ లాలకు వెళ్లే రైతుల సమస్యల ను దృష్టిలో ఉంచుకొని రూ 30 లక్షలు మంజూరు చేయడం జ రిగిందన్నారు. ఒక గ్రామ పం చాయతీకి రూ. 20 లక్షలతో పంచాయితీ భవనాలు, రూ. 30 లక్షల తో పొలం బాట మొ త్తం రూ. 50 లక్షలు మంజూరు చేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. అందుచేతనే మంజూరైన పనులను త్వరిత గతిన పూర్తి చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. నూతన సర్పంచులు సైతం ప నులను త్వరితగతిన జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ వినోద్, గోర్ల పోచ్చన్న, కామన్ విట్టల్, అంకత్ కృష్ణ, జక్కుల భోజన్న, దయాకర్, మయూర్ చంద్ర, సత్యం,వార్డు సభ్యులు, పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొ న్నారు.



## సోషల్ మీడియా ప్రముక్ కొండా సురేష్ ను సన్మానించిన బీజేపీ నాయకులు



**ఖానాపూర్ జనవరి 22( ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ఖానాపూర్ సోషల్ మీడియా ప్రముఖ్ గా నియమితులైన కొండా సురేష్ని 11వ వార్డు బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసారు కలిసి కట్టుగా 11వ వార్డులో ఖానాపూర్ మున్సిపల్ లో బీజేపీ పార్టీ ఎవరికీ అవకాశం ఇచ్చినా బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుగా సాగుతామని బీజేపీ నాయకులు తెలిపారుఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోల్సాని అనిల్ రావుఎనగందుల నారాయణఆసం సాయికృష్ణ దానిపెల్లి సుధాకర్ బిర్కుల రాజేందర్ఎనగందుల కుమార్ వడ్లకొండ భూమన్న తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సీఎం కప్ క్రీడా పోటీలు

**సోన్, జనవరి 22(ప్రజా జ్యోతి):** సోన్ మండలంలోని న్యూ వెల్మల్ బొప్పారం లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో భాగంగా జడ్పిఎస్ఎస్ పాఠశాలలో కో.కో , కబడ్డీ ఆటలను ప్రారంభించిన స్థానిక సర్పంచులు రాచకొండ సాగర్ , అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని, క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని మానసికంగా మరియు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని, స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నిధులతో పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఆహ్లాదకరమైన క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయడానికి వారు కృషి చేస్తామని అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశెట్టి నరేష్, ప్రధానోపాధ్యాయులు నాలం విద్యాసాగర్, నాయకులు అంకుల నాగయ్య, అంకం శ్రీనివాస్, బండారి నర్సయ్య, పిండి మల్లయ్య,పిఈటిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ లో భోజనానికి రండి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి):** సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం గత బిఆర్ఎస్ ప్రభుత్వా న్ని గద్దె దించడమే లక్ష్యంగా సీ ఎల్పీ నేతగా నాడు భట్టి విక్ర మార్క పీపుల్ స్పాట్స్ పేరిట పాదయాత్ర చేశారు. ఆ క్రమం లో అనేక గ్రామాలు తిరిగారు. గ్రామస్తులతో కూర్చొని మాట్లా డి వారి సమస్యలు తెలుసుకు న్నారు, పాదయాత్ర సందర్భం గా ఆయా గ్రామస్తులు భట్టి వి క్రమార్కతో అడుగులో అడుగు వేశారు. ప్రజా ప్రభుత్వం వస్తుం ది. మళ్లీ రావాలని నాడు దీవిం చి పంపారు. వారి దీవెనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రజల విజ్ఞప్తులను ప్రత్యేకంగా నమో దు చేసుకున్న డిప్యూటీ సీఎం వాటిని దాదాపు పరిష్కరించా రు. ఈ నేపథ్యంలో కృతజ్ఞత లు తెలిపేందుకు తిరిగి తాను పాదయాత్ర ప్రారంభించిన ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వ చ్చారు. ఈ సందర్భంగా తాను పాదయాత్ర చేస్తున్న క్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం దేవు గూడ గూడెం లో లక్ష్మీబాయి, గంగు భాయ్ తనకు ఆనాడు భోజనం పెట్ట డమే కాదు, తనతో పాటు కొ న్ని కిలోమీటర్ల మేర నడిచారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్క తిరిగి ఆ గూడానికి వెళ్లా రు. వారందరినీ పిలిచి పక్కన కూర్చోబెట్టుకుని నాటి ఫోటో లు చూపిస్తూ ఆనాటి విషయా లను గుర్తు చేశారు. తాను కూ ర్చున్నది, వారు చెప్పిన సమ స్యల గురించి ప్రస్తావించారు. ఇళ్ల సమస్య, డ్రైనేజీ వాటర్ సమస్య, పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలను, విద్యుత్ పరిష్కరించారు. ఈ నేపథ్యం లో జిల్లా అధికారులతో కలిసి ఆయన గూడెం గ్రామస్తులతో భేటీ అయ్యారు ఇంకా సమస్య లు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ క్ర మంలో అంగన్వాడి కేంద్రం, ప్ర భుత్వ పాఠశాలకు శాశ్వత భ వనాలు నిర్మించాలని, పి ఎ సి ఎస్ సబ్ సెంటర్ ఏర్పాటు చే యాలని కోరారు. ఆరోజు పాద యాత్రలో నాకు గంగుబాయి, లక్ష్మీ భాయ్ ఇద్దరు భోజనం పె ట్టారు, నా చేతిలో చేయి వేసి కొన్ని కిలోమీటర్లు నడిచారు, ప్రభుత్వం వస్తుందని ఆశీర్వ దించి పంపారు.



# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అ భ్యర్థుల గెలుపే లక్ష్యంగా కాంగ్రె స్ పార్టీ ముందుకు సాగుతుంద ని ఆదిలాబాద్ జిల్లా పరిశీలకు లు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చై ర్మన్ తాహెర్ బిన్ హందాన్, అన్నారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా కేంద్రం లోని డీసీసీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా పరిశీలకు లు తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ ఆశావహుల జాబితా పరిశీలించి హై కమాం డ్ ఆదేశానుసారం సర్వే నిర్వ హిస్తున్నామని తెలిపారు. లో కల్ గా ఒక సర్వే మున్సిపల్ ఎన్నికల పార్లమెంట్ ఇంచార్జ్ ప్రభుత్వ సలహాదారు సుదర్శ న్ రెడ్డి ద్వారా మరొకటి ఇం చార్జి మంత్రి జూపల్లి ఆదేశాను సారం మూడు సర్వేలు జరు గుతున్నాయన్నారు. 26వతేదీ వరకు పూర్తి సర్వేల రిపోర్ట్ వ స్తుందన్నారు. వాటి ఆధారంగా గెలిచే సత్తా ఉన్నవారికే పార్టీ బీఫాం కేటాయిస్తుందన్నారు. మున్సిపల్ పీఠం కైవసం చేసు కోవడమే పార్టీ లక్ష్యమన్నారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 49 వార్డు ల్లో బలమైన గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులనే బరిలో నిలుపు తామని అన్నారు. అన్ని సా మాజిక వర్గాలకు సమప్రాధా న్యత కల్పిస్తామన్నారు. సర్వే ల ఆధారంగా ఆశావహ అభ్య ర్థుల వడపోత కొనసాగు తుం దన్నారు.సర్వేల ఆధారంగానే హైకమాండ్ టికెట్ కేటాయి స్తుందన్నారు. బీజేపీ తోనే త మకు పోటీ ఉందన్నారు. 250 మందికి పైగా పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. 40 వార్డులకు పైగా గెలవడమే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి):** వచ్చే జనవరి 26 న జరగను న్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో గ ణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై, బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పా ఠశాలలో పర్యాటక శాఖ స్పా న్సర్ షిప్ తో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమా ల ఏర్పాట్లపై అధికారులతో ఆ యన సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వే డుకల నిర్వహణకు సంబం ధించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జాతీయ పండుగను విజయవంతం చే యడానికి అన్ని ప్రభుత్వ శాఖ ల అధికారులు పరస్పర సమ న్వయంతో పని చేయాలని సూచించారు. ప్రధాన వేడుక లు జరిగే మైదానంలో స్టేజ్ ని ర్మాణం, టెంట్లు, సీటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఇతర ఏర్పాట్ల ను పకడ్బందీగా చేపట్టాలన్నా రు. వేడుకలకు హాజరయ్యే స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, నిరం తర విద్యుత్ సరఫరా ఏర్పా టు చేయాలని ఆదేశించారు. విద్యార్థులచే ప్రదర్శించబడే సాంస్కృతిక కార్యక్రమాలు దే శభక్తిని పెంపొందించేలా ఉండా లని సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నా రు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితాను పారదర్శకంగా రూ పొందించి, ప్రశంసా పత్రాల పం పిణీకి సిద్ధం చేయాలని, ప్రగతి నివేదికలను శాఖల వారీగా అధికారులు రేపట్లోగా డీపీ ఆర్ ఓ కార్యాలయంలో అంద జేయాలని ఆదేశించారు. అనం తరం బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పర్యాట క శాఖ స్పాన్సర్ షిప్ తో నిర్వ హించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధి కారులతో సమీక్షిస్తూ అన్ని ఏ ర్పాట్లు అధికారులు సమన్వ యంతో పకడ్బందీగా పనులు చేపట్టి, విజయవంతం చేయా లని సూచించారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్లు శ్యామ లా దేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్ర వంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఏవో వర్ణ, డీ పీఆర్వో వి ష్ణువర్ధన్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, సంక్షేమ శాఖల అధికారులు మిల్కా, రాజలిం గం, సునీత, ఈడి మ నోహర్, వివిధ శాఖల జిల్లా అ ధికారు లు, సిబ్బంది పాల్గొన్నా రు.

## నాగోబా జాతర కు గొప్ప ప్రా ముఖ్యత

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి):** ఆదివాసుల ఆరాధ్య దైవం నా గోబా జాతరకు గొప్ప ప్రాము ఖ్యత ఉందని అదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ అన్నా రు. ఆదిలాబాద్ జిల్లాఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లో నిర్వ హించిన నాగోబా దర్బారులో రాష్ట్రమంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన పాల్గొన్నారు. అంతకుముందు నాగోబా ఆల యాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం నాగోబా దర్బార్ లో ఆది వాసులు విన్నవించిన సమస్య లను వెంటనే పరిష్కారించే వి ధంగా చూడాలన్నారు. అనేక గ్రామాలలో ఆదివాసులు ఇంది రమ్మ ఇళ్లు నిర్మించుకుంటే ఫా రెస్ట్ శాఖ తో వారికి సమస్య ఏ ర్పడిందన్నారు. ఫారెస్ట్ మంత్రి గా సమస్య పరిష్కారానికి కృ షి చేయాలని మంత్రిని కోరా రు. కేంద్ర పరిధిలోని విషయా లను పరిష్కరించడానికి తాను సైతం కృషి చేస్తానన్నారు.





## ఖానాపూర్ లో ద్విచక్ర వాహనం చోరీ

స్టేషన్లో ఫిర్యాదు

**ఖానాపూర్, జనవరి 22 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం లోని మధురనగర్ లో ఇంటి ముందర ఉన్న ద్విచక్ర వాహనాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. జగిత్యాల జిల్లా కోరుట్ల కు చెందిన ఏనుగుందుల శ్రీనివాస్ బుధవారం తన అల్లుడు ఖానాపూర్ మధురనగర్ లో ఉన్న ఇంటికి వచ్చారు వాహనం ఇంటి బయట పెట్టాడు. మళ్ళీ వచ్చి చూడగా వాహనం కనిపించలేదని ఆరోపించారు దీనితో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 8333863112 ఫోన్ నంబర్ కు తెలియజేయాలని కోరారు.

## ఎల్ ఓ సీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**నిర్మల్, జనవరి 22 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా మామడ మండలం పరిమండల్ గ్రామానికి చెందిన ఇంద్ల రాజమణి కి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 3.25 లక్షల సీఎంఆర్ ఎఫ్ ఎల్ ఓ సీ చెక్కును లబ్దిదారు కుటుంబ సభ్యులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రంజిత్, పరిమండల్ గ్రామ సర్పంచ్ మల్లేష్, ఆరేపల్లి సర్పంచ్ మల్లయ్య, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నాగోబా జాతర కు గొప్ప ప్రా ముఖ్యత



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 22, (ప్రజా జ్యోతి):** ఆదివాసుల ఆరాధ్య దైవం నా గోబా జాతరకు గొప్ప ప్రాము ఖ్యత ఉందని అదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ అన్నా రు. ఆదిలాబాద్ జిల్లాఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లో నిర్వ హించిన నాగోబా దర్బారులో రాష్ట్రమంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన పాల్గొన్నారు. అంతకుముందు నాగోబా ఆల యాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం నాగోబా దర్బార్ లో ఆది వాసులు విన్నవించిన సమస్య లను వెంటనే పరిష్కారించే వి ధంగా చూడాలన్నారు. అనేక గ్రామాలలో ఆదివాసులు ఇంది రమ్మ ఇళ్లు నిర్మించుకుంటే ఫా రెస్ట్ శాఖ తో వారికి సమస్య ఏ ర్పడిందన్నారు. ఫారెస్ట్ మంత్రి గా సమస్య పరిష్కారానికి కృ షి చేయాలని మంత్రిని కోరా రు. కేంద్ర పరిధిలోని విషయా లను పరిష్కరించడానికి తాను సైతం కృషి చేస్తానన్నారు.

## పారుపల్లి గ్రామంలో గ్రామ సభ



**లక్ష్మణ చాంద, జనవరి 22 (ప్రజా జ్యోతి):** మండలంలోని పారుపల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామ సర్పంచ్ పుష్ప, ఉప సర్పంచ్ సాగర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో గల బస్టాండ్ వద్ద సామూహిక మరుగుదొడ్లు, అలాగే పాఠశాలలో కిచెన్ కొరకు గ్రామ సభలో తీర్మానం జరిగింది. ఈ ప్రతిపాదనను స్థానిక ఎంపీడీవో అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని తెలిపారు. ఇటీవల గ్రామంలో కోతుల బెడద ఉన్నందు వల్ల బోన్ ద్వారా పట్టిన కోతులను అడవిలోకి తరలించినందుకు ఎంపీడీవో రాధా రాథోడ్ గ్రామ సర్పంచును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.